PRGI NO: TGTEL/25/A2356
# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

ఆదివారం SUNDAY 28.09.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు : 4 pages : 4 | సంపుటి :1 || సంచిక :28 || ధర : 4.00 | షష్ఠి
CIRCULATED AT: WARANGAL, HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK
WWW.MEKARTHIDINAPATRIKA.COM

ఆదివారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ము హూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

# వణికించిన మూసీ బస్తీలు

హైదరాబాద్, సెప్టెంబరు మేకార్తి దినపత్రిక :

మహానగరాన్ని మరోసారి వరణుడు వణికించాడు. మూసీ ఉగ్రరూపంతో పలు ప్రాంతాలు నీట మునిగాయి. నది పక్కనున్న బస్తీల్లోని ఇళ్లలోకి నీరు చేరడంతో వేలాది మంది స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షం కురవడం.. జంట జలాశయాల గేట్లు తెరిచారు. దీంతో మూసీలో వరద ప్రవాహం భారీగా పెరిగింది. మూసీపై పలు బ్రిడ్జిలపై నీరు ఉధృతంగా ప్రవహించడంతో చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ బ్రిడ్జిలపై రాకపోకలు నిలిపివేశారు. ముసారాంబాగ్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి సెంట్రింగ్ కొట్టుకుపోయింది. పలు ప్రాంతాల్లో ఏరుల్లా మారిన రహదారులపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. నగరంలోని బార్కాస్‌లో అత్యధికంగా 61 మి.మీ. వర్షపాతం నమోదైంది.

మూసీలోకి భారీగా వరద

హిమాయత్‌సాగర్ నీటి నిల్వసామర్థ్యం 1763.50 అడుగులు కాగా.. ప్రస్తుతం 1762.85 అడుగుల మేర నీరు ఉంది. జలాశయంలోకి 23వేల క్యూసెక్కుల నీరువస్తుండగా.. 21,450 క్యూసెక్కులు దిగువకు వదిలారు. ఉస్మాన్‌సాగర్‌లో నీటి నిల్వ సామర్థ్యం 1790 అడుగులు కాగా.. 1789.15 అడుగులకు నీరు చేరింది. ఇన్‌ఫ్లో 14 వేల క్యూసెక్కులు ఉండగా, అవుట్ ఫ్లో 13,335 క్యూసెక్కులుగా ఉంది. రెండు జలాశయాల నుంచి సుమారు 35 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదలడం గత పదేళ్లలో ఇదే ప్రథమం. వరద ఉధృతికి నది పక్కనున్న పలు బస్తీలు నీట మునిగాయి.

ముసారాంబాగ్ బ్రిడ్జిపై వాహనాల రాకపోకలు నిలిపివేసి ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. దీంతో అంబర్‌పేట, గోల్నాక, మలక్‌పేట, కోఠి, బేగంపేట, అఫ్జల్‌గంజ్ ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. నదిపై ఇక్కడ నూతనంగా నిర్మిస్తోన్న వంతెన సెంట్రింగ్ వరద నీటిలో కొట్టుకుపోయింది. వరద ప్రవాహం పెరగడంతో చాదర్‌ఘాట్ బ్రిడ్జిపైనా వాహనాల రాకపోకలు నిలిపివేశారు. ఐటీ కారిడార్‌తోపాటు నగరంలోని అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్, లకిడీకాపూల్, కోఠి, మలక్‌పేట, చాదర్‌ఘాట్, మెహిదీపట్నం, టోలీచౌకీ, జూబ్లీహిల్స్, బంజరాహిల్స్, మాసబ్‌ట్యాంకు, నాంపల్లి, ఎంజెమార్కెట్ తదితర ప్రాంతాల్లో ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలు స్తంభించాయి. నార్సింగ్-మంచిరేవుల మధ్య ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో వరద నీటిలో చిక్కుకున్న నలుగురిని హైడ్రా డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. ఉస్మాన్‌సాగర్ గేట్లు ఎత్తడంతో ఆ ప్రాంతాన్ని వరద నీరు ముంచెత్తింది. ఆటో ట్రాలీలో రోడ్డు దాటేందుకు ప్రయత్నించగా.. వరద నీటిలో చిక్కుకున్నారు.

పునరావాస కేంద్రాలకు తరలింపు

మూసీ వెంట ఉన్న బస్తీలు చాలా వరకు నీట మునిగాయి. రాత్రి వేళ నదిలో వరద ప్రవాహం పెరగడంతో ఒక్కసారిగా ఇళ్లలోకి నీరు చేరింది. చాదర్‌ఘాట్



రసూల్‌పురాలోని ఓ ఇంట్లో ఎనిమిది మంది వరద నీటిలో చిక్కుకున్నారు. హైడ్రా డీఆర్ఎఫ్ బృందం బోటులో వెళ్లి వారిని రక్షించే ప్రయత్నం చేసింది. నది వెంట ఉన్న శంకర్‌నగర్, మూసానగర్, దుర్గానగర్, అంబేద్కర్ నగర్, కృష్ణానగర్, భూలక్ష్మి దేవాలయం, బండ్లగూడ జాగీర్‌లోని సాయిరాంనగర్, పీఅండ్‌టీ కాలనీలో వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రారంతాలకు తరలించారు.

అప్రమత్తమైన జీహెచ్ఎంసీ

నది ఉగ్రరూపం దాల్చిన నేపథ్యంలో జీహెచ్ఎంసీ అప్రమత్తమైంది. కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఆదేశాలతో జోనల్, డిప్యూటీ కమిషనర్లు, ఇతర అధికారులు రంగంలోకి దిగారు. ఆయా ప్రాంతాల్లోని ముంపు బాధితులను సుమారు 1,500 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి భోజనం, తాగునీరు ఏర్పాట్లు చేయడంతోపాటు దుప్పట్లు అందజేశారు. వైద్య సదుపాయం అందుబాటులో ఉంచారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించిన కర్ణన్ అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

హుస్సేన్‌సాగర్‌లోనూ నీటి మట్టం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం దాటింది. దీంతో సర్‌ప్లస్ నాలా తీర ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

ముంపు ప్రాంతం, సురక్షిత ప్రాంతాలకు తరలించిన పౌరులు

| | |
|---|---|
| శంకర్‌నగర్ | 500 |
| మూసానగర్ | 150 |
| అంబేద్కర్‌నగర్ | 200 |
| దుర్గానగర్ | 80 |
| కృష్ణానగర్ | 32 |
| భూలక్ష్మి ఆలయం | 55 |
| ఇతరత్రా ప్రాంతాలు | 490 |
| మొత్తం | 1500 |

| జలాశయం | నీటి నిల్వ సామర్థ్యం (అడుగుల్లో) | ప్రస్తుతం | ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో) | అవుట్‌ఫ్లో |
|---|---|---|---|---|
| హిమాయత్‌సాగర్ | 1763.50 | 1762.85 | 23,000 | 21,450 |
| ఉస్మాన్‌సాగర్ | 1790 | 1789.15 | 14,000 | 13,335 |
| హుస్సేన్‌సాగర్ | 513.41 మీటర్లు | 513.60 మీటర్లు | 2,540 | 1,590 |

## ఎన్నికల ముందు రజనీకాంత్ తర్వాత గజినీకాంత్



హైదరాబాద్, సెప్టెంబరు మేకార్తి దినపత్రిక :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క బాండు పేపర్‌పై సంతకాలు పెట్టి ఎన్నికల హామీలు ఇచ్చారని.. కానీ ఎన్నికల హామీలపై ఇప్పుడెందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇవాళ(శనివారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు హరీశ్‌రావు.

కాంగ్రెస్ బకాయి కార్డులను ఇంటింటికీ పంచుతామని చెప్పుకొచ్చారు. బాకీ కార్డు చూపించి ప్రజలు కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ప్రభుత్వ ఉద్యోగులు, ఆటో కార్మికులు, వ్యవసాయ కార్మికులు సైతం మోసపోయారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి.. ఎన్నికల ముందు రజనీకాంత్.. ఎన్నికల తర్వాత గజినీకాంత్ మాదిరిగా మారిపోయారని ఎద్దేవా చేశారు హరీశ్‌రావు.

రేవంత్.. చీఫ్ మినిస్టర్ కాదు.. రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్ అని సెటైర్లు గుప్పించారు. మాజీ సీఎం కేసీఆర్ కట్టిన ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ చేసే పనిలో రేవంత్‌రెడ్డి బిజీగా ఉన్నారని ఆక్షేపించారు. ఆరు గ్యారెంటీలపై తెలంగాణ అసెంబ్లీలో చర్చిదామంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పారిపోయారని దెప్పిపొడిచారు. మార్పు మార్పు అంటూ ప్రజలను రేవంత్‌రెడ్డి ఏమార్చారని విమర్శించారు. ఎన్నికల ముందు గల్లీ గల్లీ తిరిగిన గాంధీలు.. ఇప్పుడు ఎక్కడ..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలు ప్రశ్నిస్తారని గాంధీలు హైదరాబాద్‌కు రాకుండా ముఖం చాటేశారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

## రాష్ట్రంలో భారీ వర్షాలు



మేకార్తి దినపత్రిక,జయశంకర్ భూపాలపల్లి (సెప్టెంబరు 27):

తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం దంచికొడుతోంది. ఇప్పటికే హైదరాబాద్ నగరం వర్షాలకు అతలాకుతలం అవుతోంది. తాజాగా జయశంకర్ భూపాలపల్లి, సంగారెడ్డి జిల్లాల్లోనూ భారీ వర్షం దంచికొడుతోంది.భారీ వానలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో ఆయా జిల్లాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం ములుగుపల్లి- అంకుసాపూర్ గ్రామాల మధ్య వాగు పొంగుతోంది. ఈ క్రమంలో బైక్‌తో వాగు దాటేందుకు యత్నించాడు ఓ యువకుడు. వాగు దాటుతుండగా ద్విచక్రవాహనంతో సహా వాగులో కొట్టుకుపోయాడు సదరు యువకుడు. ఈత రావడంతో స్థానికుల సహాయంతో సురక్షితంగా బయటపడ్డాడు.

# తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం



మేకార్తి దినపత్రిక హైదరాబాద్, సెప్టెంబరు :

యువతకు నైపుణ్యం అందించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు రేవంత్ రెడ్డి. మల్లెపల్లిలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవం ఇవాళ(శనివారం) జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదట 1956లో ఐటీఐలను ప్రారంభించారని గుర్తుచేశారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాన్ని అందించాలన్న ఆలోచన గత ప్రభుత్వాలు చేయలేదని చెప్పుకొచ్చారు. కోర్సులను అప్‌గ్రేడ్ చేయకపోవడంతో కాలక్రమేనా ఐటీఐలు నిర్వీర్యమయ్యాయని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక ఐటీఐలను పునరుద్ధరించాలనే ఆలోచన చేశామని వివరించారు. ఇవాళ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడ్ చేశామని తెలిపారు. సంకల్పం ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇవాళ ప్రారంభించుకున్న 65 ఏటీసీలే నిదర్శనమని ఉద్ఘాటించారు. తెలంగాణలో 65 ఏటీసీలను పూర్తి చేశామని తెలిపారు. నేడు మరో 51 ఏటీసీలను మంజూరు చేశామని అన్నారు. ఏడాదిలోగా 51 ఏటీసీల నిర్మాణం పూర్తి చేస్తామని నొక్కిచెప్పారు. నైపుణ్యం లేకపోతే సర్టిఫికెట్లు ఎందుకూ ఉపయోగపడవని చెప్పుకొచ్చారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి యువతకు నైపుణ్యాన్ని అందించాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

నైపుణ్యంపై యువత ఫోకస్ పెట్టాలి..

'సాంకేతిక నైపుణ్యంపై యువత ఫోకస్ పెట్టాలి. జర్మనీ, జపాన్ దేశాలు కూడా మన ముందు మోకరిల్లే రోజు వస్తుంది. చదువు ఒక్కటే మీ తలరాతను మారుస్తుంది. మీ తలరాతలు మారాలంటే అది మీ చేతుల్లోనే ఉంది. మా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగిం చుకుని సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోండి. డ్రగ్స్, గంజాయి ఈ సమాజానికి పట్టిన చీడ.. వ్యసనాలకు బానిస కాకండి. తల్లిదండ్రులకు బాధను మిగల్చకండి. ఏటీసీల్లో చదువుకున్న విద్యార్థులకు ఆర్టీసీలో అప్రెంటీస్ ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి సూచిస్తున్నా. ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతీ నెలా రూ.2 వేలు స్కాలర్‌షిప్ అందించేలా ఆర్థికమంత్రిని ఒప్పిస్తాం. ఈ బాధ్యతను మంత్రి శ్రీధర్ బాబు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. యువత భవిష్యత్ కోసం మేము ప్రణాళికలు రచిస్తున్నాం. ఉద్యోగ అవకాశాలను ఇచ్చేందుకు జపాన్ సిద్ధంగా ఉంది. మనిషికి తెలివి, పని చేసే కమిట్‌మెంట్ ఉంటే.. ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు. విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తాం. మీ భవిష్యత్‌కు పునాదులు వేస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం : నూతన డీజీపీ



గమనం,హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా డీజీపీగా అవకాశం ఇచ్చినందుకు తెలంగాణ ప్రభుత్వానికి శివధర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.శనివారం శివధర్ రెడ్డి మాట్లాడారు. తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తానని ఉద్ఘాటించారు. ఇంటెలిజెన్స్‌లో ఎస్పీ స్థాయి నుంచి డీజీ స్థాయి దాకా పనిచేశానని.. తెలంగాణ రాష్ట్రంపై తనకు పూర్తి అవగాహన ఉందని వ్యాఖ్యానించారు. పోలీస్ విభాగంలో అందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు డీజీపీ శివధర్ రెడ్డి.

డ్రగ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే చాలా చర్యలు తీసుకుందని.. ఈగల్ టీం కూడా చాలా స్ట్రాంగ్‌గా పనిచేస్తోందని నొక్కిచెప్పారు. డ్రగ్స్ ఒక మహమ్మారి లాగా మారిందని.. ఒక పోలీసుతోనే దీన్ని నిర్మూలన కాదని.. ప్రజల నుంచి కూడా పెద్దఎత్తున సహకారం కావాలని తెలిపారు. సైబర్ క్రైమ్ సెక్యూరిటీలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ మోసాలు, సైబర్ సెక్యూరిటీ సమస్య దేశం మొత్తం పెద్ద సమస్యగా మారిందని చెప్పుకొచ్చారు. మన దగ్గర ఉన్నటువంటి సైబర్ సెక్యూరిటీ బ్యూరోతో నేరాలను చాలావరకు అరికడుతున్నామని వెల్లడించారు డీజీపీ శివధర్ రెడ్డి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిజాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు. ప్రజల పక్షానే తాము ఉంటామని.. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ నియంత్రణ కోసం అన్ని శాఖల అధికారులతో కోఆర్డినేషన్ చేసుకుంటూ ముందుకు వెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తామని అన్నారు. సైబర్ నేరాలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కృషి చేస్తోందని వెల్లడించారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సంబంధాలను పెంపొందించడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తామని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్
తంగళ్లపల్లి, సిరిసిల్ల ప్రతినిధి

విద్యా వ్యవస్థలో నూతన ఒరవడికి ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.

రూ. 2,324 కోట్లు పైగా ఖర్చు చేసి ప్రజా ప్రభుత్వం 65 ఐటీఐ సెంటర్‌లను ఆధునాతన సాంకేతిక కేంద్రాలుగా(ఏటీసీ) అప్ గ్రేడ్ చేస్తుండగా, వాటిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వర్చువల్ విధానంలో శనివారం ప్రారంభించగా, తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఆరు కోర్సులతో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతికకేంద్రం(ఏటీసీ) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా ఏటీసీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పరికరాలు, యంత్రాలు, వాటి పనితీరును పరిశీలించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేస్తూ అన్ని వర్గాలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలబడుతుందని స్పష్టం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ బాధ్యతలు చూస్తూ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నారని వివరించారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా యువత, విద్యార్థులకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా కంపెనీ అవసరాలు తీర్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని తెలిపారు.

ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీ కేంద్రాలు ఈరోజు ప్రారంభించారని వివరించారు. రుద్రంగిలో రూ. 43 కోట్లతో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏటీసీ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు.ఏటీసీల్లో నైపుణ్య శిక్షణ పొందిన యువతకు కనీసం 20 వేల రూపాయల ప్రారంభ వేత్తనంతో ఉపాధి లభించేలా అనేక కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో వివిధ కోర్సులు ఏటీసీలో విద్యార్థులకు నేర్పిస్తున్నామని వివరించారు. జిల్లాలోని ఏటీసీలో 172 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇంజనీరింగ్, ఎంబిఏ వంటి కోర్సులనే కాకుండా మంచి ఉపాధి అవకాశాలు సత్వరం లభించే ఏటీసీ కోర్సుల వైపు కూడా ప్రోత్సాహించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా యువత బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి**

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ,పోలీస్ అధికారులు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీ యమని ,బాపూజీ ఆశయాల మేరకు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని చెప్పారు. దేశ స్వాతంత్ర్యోద్యమం,తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆయన అలుపెరగని పోరాటం చేసి తన జీవితాన్నే అంకితం చేశారని గుర్తుచేశారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి స్వశక్తితో ఎదిగిన మహోన్నత వ్యక్తి ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని ఎస్పీ అన్నారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవి,ఆర్.ఐ లు మధుకర్, రమేష్,ఏ. ఓ పద్మ,జిల్లా పోలీస్ కార్యాలయ



సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుద్ధ్య కార్మికులు గత మూడు నెలలుగా

## వేతనాలు చెల్లించడం లేదని నిరసన దీక్ష



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్**

ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల అన్ని గ్రామాల పారిశుధ్య కార్మికులు గత మూడు నెలలుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదని నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టిన పారిశుద్ధ కార్మికులుపారిశుద్ధ కార్మికులకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు,సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ జడ్పీ కో అప్షన్ మెంబర్, సర్వర్ పాషా, మాజీ ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు

రాచమడుగు సంతోష్ రావు,కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల రాజు, దొరగొల్ల దేవయ్య,మాజీ వార్డు మెంబర్ పల్లె సత్యం గౌడ్,వెల్లి మద్దతు తెలియజేయడం జరిగింది

# ఉద్యోగులకు దసరా కానుకగా డీఏలు ప్రకటించాలి

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ కరీంనగర్**

తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ డిమాండ్.ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు బకాయిలు ఉన్న 4 డీఏ లు దసరా కానుకగా ప్రభుత్వం స్పందించి వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ.ఖాద్రీ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు తీవ్ర నిరాశ నిస్పృహలకు గురవుతున్నారని డీఏ, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు క్లియరెన్స్ కోసం వేయికళ్లతో ఎదురు చూస్తున్నారన్నారు. డీఏ లైనా ప్రకటించుతే దసరా, బతుకమ్మ పండుగలను సంబరంగా సంబరాలు జరుపుకుంటామని వేచి చూస్తున్నారని అన్నారు.

ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రయోజనాలపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలని, జాప్యం చేయకుండా వెంటనే స్పందించి చరిత్రాత్మక నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ఉద్యోగుల పాత్ర అభినందనీయంగా ఉందని, ఎంతో చిత్తశుద్ధితో విధులను నిర్వహిస్తున్నారని ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమేనని గుర్తించి తగు ప్రయోజనాల్లో కోతలు పెట్టవద్దని తమ గోడుని ప్రభుత్వం వినాలని అన్నారు. వినిమయ ధరల సూచీకీ అనుగుణంగా



ప్రతి ఆరు నెలలకు ఒకసారి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు కరువు భత్యం ప్రకటించబడుతున్నా నేపథ్యంలో మన రాష్ట్ర ప్రభుత్వానికి ఈ జాడ్యం ఎందుకని ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రశ్నిస్తున్నారని అన్నారు.

# భారీ వర్షంతో రాకపోకలు బంద్



మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 27
చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

గత రాత్రి కురిసిన భారీ వర్షానికి రాంపూర్ -నర్సయపల్లి గ్రామాల మధ్య రాంపూర్ చెరువు మాత్తడి ప్రవహిస్తుండటంతో రహదారిమీదుగా మళ్లీ రాకపోకలు బందయ్యాయి. అంతే కాకుండా రహదారి మధ్యలోకి తెగిపోయింది.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇదే పరిస్థితి నెలకొంది. కొద్ది రోజుల పాటు గ్రామ ప్రజలతో పాటు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలానే ఇంకా భారీ వర్షాలు కురిస్తే రాంపూర్ గ్రామ ఎస్సి కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకుపోయే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం రాంపూర్ గ్రామ చెరువు పొంగి ప్రవహిస్తుంది దీంతో రాంపూర్ గ్రామ ప్రజలు పండుగల వేళ ఎటూ వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ రహదారిపై వంతెన నిర్మాణ పనులను వెంటనే పూర్తిచేయాలని గ్రామ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 27
చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

చేర్యాల పట్టణానికి చెందిన కాటి పుష్పకు సీఎంఆర్ఎఫ్ చెక్కును చేర్యాల క్యాంపు కార్యాలయంలో జనగామ డిసిసి అద్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణాధ్యక్షులు దాసరి శ్రీకాంత్ , ఏఎంసి వైస్ చైర్మెన్ కామిడి జీవన్ రెడ్డి ,సీనియర్ నాయకులు ఆడెపు చంద్రయ్య, పాల లక్ష్మీనారాయణ, బందేల మహిపాల్ రెడ్డి, ఎండీ జహీరోద్దీన్ ,పోతుగంటి ప్రసాద్, భూమని బాలరాజు, శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో ఓపెన్ కేటగిరీలో 9వ ర్యాంకు

మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ 27
చేర్యాల ప్రతినిధి కర్రోళ్ల నవజీవన్ .

జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం షాబాద్ గ్రామానికి చెందిన నాగరాజు సరోజమ్మ దంపతుల మొదటి కుమారుడు ప్రేమ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెలువడించిన మెగా డీఎస్సీలో రాష్ట్ర స్థాయిలో ఓపెన్ కేటగిరీలో తొమ్మిదవ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచరుగా ఉద్యోగం పొందిన ప్రేమ్ కుమార్ ను మిత్రులు బిజ్వారం ఎస్.తిరుమ లేష్,ఎస్.రాజావర్ధ న్,కె.రాజు కలిసి పూలమాలతో ఘనంగా సత్కరించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా బిజ్వారం ఎస్.తిరుమలేష్,ఎస్.రాజావర్ధన్ మాట్లాడుతూ....ఆంధ్రప్రదేశ్ 2025 మెగా డీఎస్సీలో జోనల్ 4 (కర్నూల్,చిత్తూరు,కడప,అనంతపురం జిల్లా) లకు సంబంధించిన 56 పోస్ట్ లకు గాను 5600 మంది అభ్యర్థులు పోటీపడి పడిన సందర్భంలో జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం షాబాద్ గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ ఓపెన్ కేటగిరీలో తొమ్మిదవ ర్యాంకు సాధించి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా ఉద్యోగం సాధించడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రాష్ట్ర స్థాయిలో ఓపెన్ కేటగిరిలో ప్రేమ్ కుమార్ ఉద్యోగం సాధించడం అంటే ఉద్యోగం సాధించాలనే పట్టుదల తో కష్టపడి చదువుకొని, తల్లిదండ్రుల ఆశయాలను కళలను నెరవేర్చడం ప్రేమ్ కుమార్ దృఢ సంకల్పానికి నిదర్శనమని అన్నారు. ప్రేమ్ కుమార్ చిన్నప్పటినుండి ఒకటవ తరగతి నుండి ఐదు వరకు ప్రభుత్వ పాఠశాల స్వగ్రామం షాబాద్ లో చదివి అనంతరం వనపర్తి జిల్లా కేంద్రంలో ఆరవ తరగతి నుండి,ఇంటర్,డిగ్రీ వరకు ప్రభుత్వ పాఠశాల,ప్రభుత్వ కళాశాల లోనే చదవడం గర్వకారణమని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థినులు ప్రేమ్ కుమార్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.



# టైర్ పంక్చర్ షాపు యజమాని కుమార్తె డీఎస్పీగా ఎంపిక

మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి

పట్టుదల ఉండాలే కానీ లక్ష్యం సాధించాలంటే పేదరికం అడ్డు కాదని ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన అల్లెపు మౌనిక నిరూపించారు. ఆమె తండ్రి సమ్మయ్య టైర్ పంక్చర్ షాపును నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. పట్టుదలతో చదువుకున్న మౌనిక తొలి ప్రయత్నంలోనే గ్రూప్-1లో విజయం సాధించారు. తెలుగులో పరీక్ష రాసిన ఆమె 315వ ర్యాంక్ సాధించారు. ప్రభుత్వం ప్రకటించిన ఫలితాల్లో డీఎస్పీగా ఎంపికయ్యారు.



# 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణ కార్యక్రమం

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ సిరిసిల్ల ప్రతినిధి**

ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులకు మధ్యవర్తిత్వం ద్వారా వివాదాల పరిష్కారం చేసే పద్ధతులపై అవగాహన కల్పించబడింది. కుటుంబ, ఆస్తి మరియు ఇతర వ్యక్తిగత వివాదాలను సఖ్యతా పూర్వకంగా పరిష్కారం చేయుటకు మధ్యవర్తిత్వం ఎంత ముఖ్యమో ఈ శిక్షణ కార్యక్రమంలో వివరించడం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు నేడు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు పి.నీరజ గారిని మరియు కార్యదర్శి రాధిక జైస్వాల్ గారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని శిక్షణ కార్యక్రమంపై తమ అనుభవాలను పంచుకున్నారు. గౌరవ జిల్లా జడ్జి గారు శిక్షణ పూర్తి అయిన వారిని అభినందిస్తూ, మధ్యవర్తిత్వం ద్వారా సమాజంలో సఖ్యతా వాతావరణాన్ని నెలకొల్పడంలో వారు కీలక పాత్ర పోషించాలని



సూచించారు.

# ముస్తాబాద్ గ్రామపంచాయతీ ఎదుట సఫాయి కార్మికులు సమ్మె



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్**

సిరిసిల్లజిల్లా.ముస్తాబాద్ పట్టణంలో సఫాయి కార్మికులు మూడు నెలలు జీతాలు అందక గ్రామపంచాయతీ ఎదుట సమ్మె చేస్తున్నారు తమకు జీతాలు ఇవ్వక ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని వివరించారు. ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోతే నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరిం చారు. అధికారులు కార్మికుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

# కాళ్ళ బేరానికి వచ్చిన సౌదీ



**మేకార్తి దినపత్రిక్ ప్రతినిధి**

భారతదేశంతో మేము ఎటువంటి యుద్ధం చేయము అని సౌదీ రాజు ప్రకటించారు సౌదీ దేశానికి అన్ని ఆహార ధాన్యాలు అందించే దేశం భారత్, టర్కీ దేశానికి చేసినట్లే నిలిపి వేస్తుందనే ఆందోళనలో భారత్, సౌదీ అరేబియా దేశంభారత్ తన ఎగుమతులు నిలిపి వేస్తే సౌదీ దేశంలో ఆహార ధాన్యాల ధరలు ఆకాశానికి అంటుతాయి

సౌదీ లోని తన పౌరులను వాపస్ తీసుకుంటే వాళ్ళను వెంటనే తీసుకు నేందుకు ఇతర దేశాలు సిద్ధంగా ఉ న్నాయి. అడుక్కునే దేశం పాకిస్తాన్ తో భారత వ్యతిరేక రక్షణ ఒప్పందం సౌదీ దేశ ఈ పరిస్తితి కి ప్రధాన కారణం చైనా, పాకిస్తాన్ లతో చేరిన ఏ దేశం బాగుపడదు భయపడుకుంటూ ఉ ఒడడానికి అక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు బీజేపీ ప్రభుత్వం

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Pri-ted at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com